## మాజీ మున్సిపల్ చైర్మన్ గ్రంధికి

# ఘనంగా నివాళులు అర్పించిన తటవర్తి రమేష్






**కావలి పెన్ పవర్ డిసెంబర్ 18**

కావలి పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు తటవర్తి రమేష్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ ప్లాట్స్ లోని తన గృహం నందు మాజీ మున్సిపల్ చైర్మన్ స్వర్గీయ గ్రంధి యానాదిశెట్టి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ, కావలి పట్టణంలో ఆర్యవైశ్యుల కే కాకుండా పేద బడుగు బలహీన వర్గాలకి ఎంతో చేదుడు వాదోడుగా ఉంటూ ఈరోజు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి మాజీ మున్సిపల్ చైర్మన్ అని తెలిపారు. తను కావలి పట్టణంలో రాజకీయంగా ఉన్నంతకాలం కావలి పట్టణానికి ఏదో చేయాలనే తపన ఇటు అభివృద్ధిలోనూ తను నిరంతరం కృషి చేసే వారిని అన్నారు . ఈరోజు ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే కావలి శాసన సభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆధ్వ ర్యంలో గ్రంధి యానాదిశెట్టి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు, ఆయన రాజకీయ జీవితం ప్రజలకే అంకితం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వాసు అధ్యక్షులు తటవర్తి రమేష్,కార్యదర్శి ఓరుగంటి రామకృష్ణ, వెంకటేశ్వర్లు, చెన్నా కొండలరావు, నందకిషోర్, పేరూరి శంకర్, అచ్యుత శ్రీకాంత్,బలసా ప్రసాద్, సువర్ణ హోమ్ నీడ్స్ శ్రీనివా సులు ఎం. రాజా ఎం. తిరుపాల్ ఆర్యవైశ్య యువ నాయకులు గాదంశెట్టి వంశీ, రమణ సోమిశెట్టి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో చేరిన

# మత్స్యకార సోదరులు

### పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న అలహరి సుధాకర్

**కావలి పెన్ పవర్ డిసెంబర్ 18**

కావలి పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం కావలి నియోజకవర్గం మత్స్యకారుల విభాగం ఉపకార్యదర్శి శ్రీను అధ్యక్షతన పలువురు మత్స్యకారులు జనసేన పార్టీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ కావలి నియోజకవర్గం ఇంచార్జ్ అళహరి సుధాకర్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం అళహరి సుధాకర్ మాట్లాడుతూ జనసేన పార్టీ మీద రోజురోజుకు ప్రజలలో కావలి నియోజకవర్గం లో ప్రజలకు, కార్యకర్తలకు, అందుబాటులో ఉంటూ మేము చేస్తున్న కార్యక్రమాలకు ప్రజలకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్న అందిస్తూన్న సందర్భంగా ప్రజలలో మాపై ఆదరణ పెరిగింది అన్నారు. మా అధ్యక్షు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజలకోసం చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరుగుతుందన్నారు. మా అధ్యక్షుడికి అత్యంత ఇష్టమైన కులాలలో గంగ పుత్రులు ఒకరు కావడము వలన వారు మా నాయకుడు శ్రీను అధ్యక్షతన జువ్వలదిన్నె గ్రామ పంచాయతీ నుండి మా పార్టీ ఆఫీస్ కు వచ్చి నాతో పార్టీ కండువా కప్పించుకొని పార్టీలో చేరడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. జనసేన పార్టీ తరుపున మా ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే తరుపున ప్రతీ ఒక్కరికి అండగా ఉంటూ మా మంచి ప్రభుత్వం ఇంకా మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తూ ప్రజాదరణ పొందుతామని




ఆశిస్తూ ఈ రోజు మా పార్టీ లో చేరిన రవి, ఏడుకొండలు, రవికుమార్, దాస్, యానాది, బాబు మరియు నాయకులు శివ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమములో సుధీర్, బాలు, మస్తాన్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పెన్ పవర్

నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

## ఎన్. ఎస్. ఎస్ జాతీయ సమైక్య శిబిరానికి ఎంపికైన

# శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థిని



**కావలి పెన్ పవర్ డిసెంబర్ 18**

ఎన్.ఎస్.ఎస్ జాతీయ సమైక్య శిబిరానికి శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థిని కెవి సుశ్రిత ఎంపికైన సందర్భంగా కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. డిసెంబర్ 21 నుంచి 27 తేదీ వరకు మధ్య ప్రదేశ్,గల్విర్ లోని లక్ష్మీబాయి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ లో ఎన్ ఎస్ ఎస్ జాతీయ సమైక్య శిబిరాన్ని నిర్వహించక శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థిని కేవీ సుచరిత ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ పి. జానకిరామ్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు ఎన్.ఎస్.ఎస్ ద్వారా చేపట్టామని విద్యార్థిని, విద్యార్థులు, ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమాలలో విరివిగా పాల్గొంటున్నారు అన్నారు. ఈ ప్రభావంతో మా కళాశాల విద్యార్థిని యూనివర్సిటీ స్థాయిలో ఎంపికైన ఎనిమిది మందిలో ఒకరు అవ్వడం ఎంతో గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ పీ.వీ.రావు మాట్లాడుతూ, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురికాకుండా సామాజిక సేవతో పాటు మానసికంగా దృఢంగా మార్చడానికి క్రీడల్లో కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం క్రీడల్లో ఎంపికైన కె. వి. సుశ్రీతను ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డాక్టర్. రవికాంత్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పీ.వీ. సాయి తేజ, కళాశాల అధ్యాపక, అధ్యాపకేత్ర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎం.పి.డి.ఓ.లు క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లకపోతే ఎలా ?

అభివృద్ధి పనులకు సంబంధించి క్షేత స్థాయి పర్యవేక్షణ తప్పనిసరి..- తాగునీటి ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచాలని తరచూ చెబుతున్నాం...

ప్రతి మండలంలోని తాగునీటి ట్యాంక్ లను శుభ్రం చేసినట్లు ఎం పి డి ఓ లు ధృవీకరణ ఇవ్వండి

ఉపాధి హామీ పథకం కింద ప్రతి మండలం లో చేపట్టే అభివృద్ధి పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయండి

15వ ఆర్థిక సంఘం నిధులను వెచ్చించడానికి 2025 మార్చ్ 30 వరకు మాత్రమే గడువు కలదు

ఎం పి డి ఓ లు చొరవ తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలకు పార దర్శకంగా నిధులను వెచ్చించండి

జెడ్ పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్





**చిత్తూరు డిసెంబరు 18,(పెన్ పవర్)**

గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టే అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎంపిడిఓ లను ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్ పారిశు ద్ధ్యం,హౌసింగ్, ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి ఎస్,త్రాగునీరు సంబంధిత అంశాల పై ఎం.పి.డి.ఓ.లు ఆర్. డబ్ల్యూ.ఎస్,హౌసింగ్ ఈ.ఈ.లు,డి.ఈ.లు, ఏ.ఈ.లతో చిత్తూరు, పలమనేరు,కుప్పం, నగరి నియోజకవర్గాల వారీగా విడివిడిగా సంబంధిత అధికారులతో జెడ్పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులుతో కలసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంచే విడుదల కాబడ్డ 15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామాలలో త్రాగునీటి సరఫరా, డ్రైనేజ్ ల నిర్మాణం ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చించేందుకు ఎం.పి.డి.ఓ.లు చొరవ చూపాలని రూ.5 లక్షల లోపు పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని, రూ.5 లక్షల పై బడిన పనులకు సంబంధించి మార్చి 31 లోపు గడువు ముగుస్తుందనే అంశాన్ని సంబంధిత ఎంఎల్ఏ లు, ఎంఎల్ సిలు,ఎంపిపి,జెడ్పిటిసి లకు సమాచారాన్ని అందజేయలన్నారు. ఈ విషయంలో గ్రామాల అభివృద్ధికి నిధులు వినియోగం కాని యెడల ఆభాధ్యతను ఎంపిడిఓ లు తీసుకోవలసి ఉంటుందని,ఈ విషయంలో మరింత శ్రద్ధ పెట్టి ఎంపిడిఓ లు పని చేయాలని ఆదేశించారు. గ్రామాలలో పారిశుధ్యం,తాగునీటి సరఫరా ప్రధాన అంశాలని,వీటి పై సమస్యలు తలెత్తకుండా పని చేయాలని ఆదేశించారు.కలుషిత నీటిని ప్రజలు తాగడం వలన ఎదురయ్యే ఇబ్బందులకు ఎవరు భాధ్యత వహిస్తారని, పంచాయతీ సెక్రెటరీ లు శుభ్రం చేసినారనే విషయానికి సంబంధించి రుజువు ఉండాలని,ఇందుకు సంబంధించి ప్రతి మండలంలో రికార్డులను నిర్వహిస్తున్నారా ? ఎం.పి.డి.ఓ.లు క్షేత్రస్థాయిలో వెళ్ళి పరిశీలిస్తున్నారా లేదా అంటూ జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేస్తూ..... ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సురక్షిత మంచినీటిని సరఫరా చేయడం పంచాయతీలు,ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారుల విధి అని, భాద్యతలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.తాగు నీటి ట్యాంక్ లను నెల రోజులకు ఒకసారి ఖచ్చితంగా శు భ్రం చేయాలని,అందుకు సంబంధించిన రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రతి మాసానికి మండలంలోని అన్ని ట్యాంకులను శుభ్రం చేసినట్లు ఎంపిడిఓ లు ధృవీకరించాల్సి ఉంటుందన్నారు.వైద్య ఆరోగ్యశాఖ అధికారులు,సిబ్బంది తో జ్వరాలకు సంబంధించి కేసుల నమోదు సంబంధిత విషయాలపై ఎంపిడిఓ లు సమన్వయం చేసుకుని ఆయా గ్రామాలలో వెంటనే పారిశుధ్య నిర్వహణ పనులను చేపట్టేలా పని చేయాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నకు సంబంధించి ఉపాధి పనుల కేటాయింపు, పనుల అమలు తీరు, రికార్డు బుక్ ల నిర్వహణ విషయంలో కూడా కొన్ని మండలాలలో తప్పులు జరిగినట్లు విజిలెన్స్ బృందం తనిఖీలో తేలిందని, ఎం.పి.డి.ఓ.లు ఈ విషయంలో సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలన్నారు. ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో చేపట్టే సి సి రోడ్ లు,డ్రైనేజి లు ఇతర అభివృద్ధి పనులను కూడా సకాలంలో పూర్తి అయ్యేలా చొరవ చూపాలన్నారు. రైతులకు ఎంతగానో మేలు చేసే ఫారం పాండ్స్ నిర్మాణంలో మండలాలు వెనుకబడి ఉన్నాయని అధికారులు వారి పనితీరు మార్చుకోవాలని తెలిపారు.హౌసింగ్ కు సంబంధించి నిర్వహిస్తున్న డిమాండ్ సర్వేను పగడ్బందీగా చేయాలని దీనితో పాటు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద మంజూరు కాబడ్డ ఇళ్ల పురోగతికి సంబంధించి కేటాయించిన లక్ష్యాలను కూడా త్వరతగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఇళ్ల పురోగతిలో వెనుకబడి ఉండడానికి గల కారణాలను సమీక్షించుకుని వాటిని అధిగమించాలని లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణ పూర్తికి చర్యలు చేపట్టాలన్నారు. సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ అటెండన్స్,పని తీరును కూడా పర్యవేక్షించాలని ప్రభుత్వం సచివాలయాల ద్వారా అందించే సేవలనిమిత్తం వినియోగిస్తున్న నిధులు సద్వినియోగం అయ్యేలా,ప్రజలకు మేలు జరిగేలా,వారి పనితీరు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నది లేనిది క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలన్నారు. జెడ్పి ఛైర్మన్ మాట్లాడుతూ..15వ ఆర్థికసంఘం నిధులను పారదర్శకంగా సకాలంలో గ్రామాల అభివృద్ధి పనులకు సద్వినియోగం చేసి పూర్తి చేయాలని తెలిపారు.ఈ విషయంలో ఎం.పీ.డీ.వో.లు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని త్వరితగతిన నిధులను వెచ్చించేలా చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో జెడ్. పి.సి.ఈ.ఓ.రవికుమార్ నాయుడు,హౌసింగ్, డ్వామా పి.డి.లు పద్మనాభం,రవి కుమార్ రియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# డైలీ కార్మికులను ఆప్కాస్‌లో నియమించాలి సిఐటియు



**కావలి పెన్ పవర్ డిసెంబర్ 18**

పట్టణంలో పారిశుధ్య పనులు చేస్తున్న దినసరి కూలీలను ఆప్కాస్ లో చేర్చాలని కోరుతూ బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ఆర్డిఓ వంశీకృష్ణ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు టౌన్ కార్యదర్శి యర్రంశెట్టి కృష్ణమోహన్ మాట్లాడుతూ పట్టణములో సుమారు ఐదు సంవత్సరాల నుండి డైలీ కార్మికులుగా పారిశుధ్య పనులు చేస్తున్నారని వీరి జీతాలు చాలా తక్కువ అని తక్కువ జీతాలతో ఎక్కువ పనులు చేస్తున్నారని వారికి వచ్చే జీతాలతో వారి కుటుంబాలు గడవడం లేదని ముఖ్యంగా కరోనా కష్టకాలంలో ప్రాణాలను కూడా తెగించి పారిశుధ్య పనులు చేసి ప్రజా ఆరోగ్యానికి తోడ్పడ్డారని వీరిని ఆప్కాస్ లో చేర్చకపోవడం చాలా అన్యాయమని అన్నారు. మున్సిపాలిటీలో ప్రస్తుతం 40 ఖాళీలు ఉన్నట్లు సమాచారం ఉందని ఈ ఖాళీలలో పనులు చేస్తున్నవారిని నియమించకుండా అధికార పార్టీ అండతో కొత్తవారిని ఆప్కాస్ లో చేర్చాలని మున్సిపల్ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని అధికార పార్టీ అండతో ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయని ఇది చాలా దుర్మార్గమని పనులు చేసే కార్మికులనే ఆప్కాస్ లో నియమించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా 60 సంవత్సరాల పేరుతో కొంతమందిని పనులను నిలిపి వేశారని వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులలో ఒకరిని నియమించలేదని ఇప్పటికైనా పనులు చేస్తున్న కార్మికులను ఆప్కాస్ లో చేర్చాలని డిమాండు చేశారు. అలా జరగని ఎడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, కార్మికులు పాల్గొన్నారు.

# టెలికం అడ్వైజరీ కమిటీలో

# గుర్రం మాల్యాద్రికి చోటు

## గుర్రం మాల్యాద్రికి అభినందనలు తెలిపిన టిడిపి నాయకులు









**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 18:**

నెల్లూరు జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీకి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖమంత్రి జ్యోతిరాధిత్య సిండియా ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాస్థాయిలో టెలికం అడ్వైజరీ కమిటీ ఏర్పాటుకు వివిధ నియోజకవర్గాల నుంచి పలువురి పేర్లను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ఈ సిఫార్సులకు కేంద్ర మంత్రి ఆమోదం తెలుపుతూ సంబంధిత ఉత్తర్వులు జారీ చేశారు. టెలికం అడ్వైజరీ కమిటీకి ఎంపీ వేమిరెడ్డి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యుడి గా కందుకూరు నియోజకవర్గం నుండి వలేటివారిపాలెం మండలానికి చెందిన గుర్రం మాల్యాద్రి ఎంపికయ్యారు. టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులుగా ఎన్నికవడంపై గుర్రం మాల్యాద్రి హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎంపీ సహకారంతో జిల్లాలో టెలికం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. టెలికం అడ్వైజరి కమిటీ సభ్యుడిగా ఎన్నికైన గుర్రం మాల్యాద్రి కి పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో గుర్రం మాల్యాద్రి ని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. వలేటివారిపాలెం టిడిపి మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం, కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు నార్నె రోశయ్య, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసరావు, బెజవాడ ప్రసాద్, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, షేక్ మున్న, ముచ్చు వేణు, ముప్పవరపు వేణు, అత్తంటి శివకృష్ణ, వడ్డెళ్ళ రవిచంద్ర, నల్లమోతు రవీంద్ర, ఉన్నం కొండలరావు, చుండూరి ప్రసాద్, గుర్రం మల్లికార్జున తదితరులు అభినందనలు తెలిపారు.

## క్రికెట్ క్రీడాకారులను అభినందించిన కలెక్టర్



**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం డిసెంబర్ 18**

జిల్లా స్థాయిలో విజయం సాధించి ఈనెల 19వ తేదీ నుంచి నెల్లూరులో జరిగే బధిరుల జోనల్ స్థాయి టీ-20 క్రికెట్ పోటీల్లో పాల్గొనే టీమును కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అభినందించారు. వీరికి అవసరమైన ఆట వస్తువులు, టీషర్టులను జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ తరఫున బుధవారం తన క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అందించారు. జోనల్ స్థాయిలోనూ విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ కనబరచాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కోచ్ రాజరాజేశ్వరి పాల్గొన్నారు.

## ప్రివెంటివ్ ఆంకాలజీ

# ఆకస్మిక తనిఖీ






**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం డిసెంబర్ 18**

ప్రివెంటివ్ ఆంకాలజి ఓ.పి.డి. రాష్ట్ర అధికారుల పర్యవేక్షణ కమిషనర్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ కార్యాలయం నుండి దీర్ఘకాలిక వ్యాధుల కు సంబంధించిన రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ శ్యామల దేవి కన్సల్టెంట్ రాజకిరణ్ డబ్ల్యూ.హెచ్.ఓ. అధికారులు డాక్టర్ పాటిల్, డాక్టర్ సురేష్ సంయుక్తంగా ఒక టీమ్ గా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలోగల ప్రివెంటివ్ ఆంకాలజి ఓ.పి. 222 అకస్మాత్తుగా పర్యవేక్షణ చేశారు. ఇందులో భాగముగా నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ గురించి నిర్ధారణ పరీక్షలు, డాక్టర్ రోగులను ఏవిధముగా చూస్తున్నారు , చికిత్సల గురించి అడగడం జరిగినది . సూపర్డెంటెంట్ డాక్టర్ జమున మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల నుండి వైద్యులు అనుమానిత కేసులు క్యాన్సర్ ఓ.పి. 222 రెఫరల్ కార్డుతో ( పింక్ రంగు ) పంపించుట జరుగుతుంది. ఇక్కడ ప్రివెంటివ్ ఆంకాలజి నోడల్ అధికారి ఓ.పి.డి. డాక్టర్ తిరుమలరావు పరిశీలించిన తరువాత రోగి లక్షణాలను గుర్తించి అక్కడే కూర్చున దంత, సర్జరీ , గైనిక్ మరియు విభాగ డాక్టర్స్ కు చూపించబడుతుంది. వారు నిర్ధారణ పరీక్షలు చేసి చికిత్స అందజేశారు. ఇక్కడ ప్రతి మంగళవారం, గురువారం క్యాన్సర్‌కు చూడబడును. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఏడుకొండల రావు, డాక్టర్ మాధవీలత ఆర్.యమ్.ఓ., డాక్టర్ భగీరధి ఎన్.సి.డి. ప్రోగ్రాం అధికారి, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ నామినేని కిరణ్, డాక్టర్ కిషన్ సర్జకల్ ఆంకాలజిస్ట్, డాక్టర్ వాణీశ్రీ డి.పి.యమ్.ఓ, ప్రసాద్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**కావలి పెన్ పవర్ డిసెంబర్ 18**

కావలి రూరల్ మండల పరిధిలోని సిరిపురం మరియు చలంచర్ల గ్రామాలలో బుదవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉద్యాన శాఖ అధికారిని సుధామయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీ లో వేసే ప్రతి పంటను ఈ క్రాప్ చేయించుకొవాలి అన్నారు. మామిడి లో ఎకరాకు రూ 2,250 కట్టి ఇన్సూరెన్స్ చేయించుకున్న అధిక తేమ అధిక ఉష్ణోగ్రత ఎదురు గాలులు వలన పంట నష్ట పోతే ఎకరకి అయిన నష్టం బట్టి 4,5000 దాకా నష్ట పరిహారం అందుతుంది అని క్లుప్తంగా వివరించడం జరిగింది. ఇన్స్యూరెన్స్ కట్టవలసిన ఆఖరి తేదీ 31-12-24 వరకు పొడిగించారు అని కావున మామిడి సాగు చేసే రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణుకా రెడ్డి, బలరాం ,మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



## భూములు కోల్పోయిన రామాయపట్నం

# రైతులకు సరైన పరిహారం ఇవ్వాలి?

రాళ్లపాడు ప్రాజెక్టు కుడి కాలువ మరమ్మత్తులు త్వరితగతిన పూర్తిచేసి రైతాంగానికి నీరు అందివ్వాలి?

కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి మండలి కమిటీ డిమాండ్



**కందుకూరు పెన్ పవర్ డిసెంబర్ 18:**

స్థానిక మాజీ శాసనసభ్యులు దివి శివరాం స్వగృహంలో బుధవారం కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి మండలి కమిటీ సమావేశమై పలు అంశాలపై తీర్మానాలను ఆమోదించారు. కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి మండలి ఛైర్మన్ దివి శివరాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామాయపట్నం పోర్టు, సోలార్ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన రైతులకు పూర్తిపరిహారం వెంటనే అందించాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేసారు. భూములు కోల్పోయిన రైతులు పరిహారం అందక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అధికారులు భూములకు సంబంధించిన రెవెన్యూ రికార్డులలో ఏవైనా సమస్యలు ఉంటే సరిచేసి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. పరిహారం అందక ఆత్మహత్మ చేసేసుకున్న రైతు కుటుంబానికి అందవలసిన అన్నిరకాల బెనిఫిట్స్ అందించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాళ్లపాడు రైతాంగం ఎదుర్కొంటున్న నీటి సమస్యపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు జోక్యం చేసుకొని కుడి కాలువ మరమ్మత్తులను త్వరితన పూర్తి చేసి రైతాంగం పంటకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే నారుమల్లు ఎండిపోతూ దుక్కులు దున్నుకునేదానికి, పైరు వేసుకునే దానికి నీరు అందక కుడి కాలవ రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరమ్మత్తులు అయ్యేనాటికి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీరును విడుదల చేయాలని నారుమల్లు ఎండిపోకుండా తగిన నీటిని విడుదల చేయాలని కోరారు.

బైపాస్ విస్తరణలో భూములు కోల్పోయిన దళిత రైతులకు పరిహారం అందించాలని కోరారు. పై సమస్యలపై కందుకూరు డివిజన్ సబ్ కలెక్టర్ ను శుక్రవారం అభివృద్ధి మండలి కమిటీ కలసి వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అందరూ హాజరుకావాలని కోరారు. సమావేశంలో ఛైర్మన్ దివి శివరాం, ఉపాధ్యక్షులు పాలేటి కోటేశ్వరరావు, కార్యదర్శి నేతి మహేశ్వరరావు, సహాయ కార్యదర్శి బూసి సురేష్ బాబు సభ్యులు తోకల వెంకటేశ్వర్లు, పొడపాటి శ్రీనివాసులు, రేణమాల అయ్యన్న, చీతిరాల గోపాల్, చింతరబోయిన నరేష్, సంగా రామ్, అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవే లక్ష్యం

### విజయ్ కృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ తోకల వెంకటేశ్వర్లు

**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 18**

సమాజసేవే పరమావధిగా పనిచేయుటకు విజయ్ కృష్ణ సేవా ట్రస్ట్ ప్రారంభించామని చైర్మన్ తోకల వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం మండలంలోని మోపాడు గ్రామంలో విజయ్ కృష్ణ సేవ ట్రస్ట్ ప్రారంభించారు. ఈ ట్రస్ట్ కి చైర్మన్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన వారి పూర్వ గురువర్యులు అయినటువంటి కనకదుర్గ కి జిరాక్స్ మిషన్ అందజేసినట్లు తెలిపారు. ట్రస్ట్ ను ప్రారంభించిన తోకరా వెంకటేశ్వర్లకు గ్రామస్తులు తదితరులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







# గ్రామాల సుస్థిరాభివృద్ధి లక్ష్యం (ఎల్ ఎస్ డి జి ఎస్)కి ప్రణాళికలు సిద్ధం చేయాలి

**వివిధ శాఖల అధికారులకు , ప్రజా ప్రతినిధులకు గ్రామాల సుస్థిరాభివృద్ధి లక్ష్యం కార్యక్రమం పై ప్రారంభమైన రెండో విడత శిక్షణా తరగతులు.**

**అన్ని శాఖల అధికారులు సర్పంచులతో సమన్వయం చేసుకొని ప్రణాళికలు రూపొందించాలి.**

**శిక్షణా తరగతులలో పొందిన సమాచారం ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేయాలి.**

**రాబోవు రోజులలో గ్రామాల అభివృద్ధికై మరిన్ని శిక్షణా తరగతులు నిర్వహిస్తారు.**

**కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి.**







**కొమరోలు పెన్ పవర్ డిసెంబరు 18**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రామాల సుస్థిరాభివృద్ధి లక్ష్యం( ఎల్ ఎస్ డి జి ఎస్ )లక్ష్యం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సర్పంచులను సమన్వయం చేసుకొని గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి కోరారు. సమగ్ర గ్రామాల అభివృద్ధి ప్రణాళిక లక్ష్యం కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ శాఖల అధికారులు ,సిబ్బందికి సర్పంచులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు .అందులో భాగంగా ఈనెల 12 ,13 తేదీలలో మొదటి విడత శిక్షణ తరగతులు నిర్వహించారు .రెండో విడత శిక్షణ తరగతులు ఈనెల 18వ తేదీ న ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు రెండవ విడత శిక్షణా తరగతులు నిర్వహించనున్నారు. బుధవారం నిర్వహించిన శిక్షణా తరగతులలో ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే రాష్ట్ర దేశాభివృద్ధి గా భావించిన ప్రభుత్వాలు గ్రామాలను అభివృద్ధి చేసే కార్యక్రమాలను చేపట్టాయని ,అందుకొరకు అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు నిర్దిష్టమైన ప్రణాళికలు రూపొందించవలసి ఉన్నదని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. గ్రామాల సుస్థిరాభివృద్ధి లక్ష్యం సాధించేందుకు అధికారులు, సంబంధిత గ్రామ సచివాలయం సిబ్బంది, సర్పంచులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నదని అన్నారు. అందువల్ల శిక్షణా తరగతులలో పొందిన సమాచారంతో అన్ని శాఖల అధికారులు సర్పంచులతో సమన్వయం చేసుకొని ఆయా గ్రామాలకు కావలసిన మౌలిక సదుపాయాలు ,అందుకు అవసరమైన నిధులు గతంలో మంజూరైన నిధులు, ఖర్చు చేసిన నిధులు తదితర సమగ్ర సమాచారంతో ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రణాళికల ఆధారంగానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తాయన్నారు. శిక్షణ తరగతులు ఈనెల 19వ తేదీ కూడా నిర్వహిస్తామని కావున అధికారులు సిబ్బంది ప్రజా ప్రతినిధులు హాజరై ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో ఈవోపీఆర్ బ్రహ్మయ్య ,వైద్య ఆరోగ్యశాఖ హెచ్ఈఓ ఆవులయ్య, పంచాయతీరాజ్ ఏఈ ఈరయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి తదితరులు వారి వారి శాఖలకు సంబంధించిన అంశాలపై శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. ఆ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు ,గ్రామ సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ బైకును ఢీకొన్న ఏపిఓ కారు

**చికిత్స పొందుతు భర్తమృతి, భార్య పరిస్థితి విషమం**

**విచారణ చేస్తున్నా పోలీసులు -రాజీ యత్నంగా ప్రయత్నాలు**






**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ డిసెంబర్ 18**

జ త్రిపురాంతకం మండలం అన్నసముద్రం వద్ద జరిగిన రోడ్డు ప్రమాధం పలు అనుమానాలకు తావిస్తుంది.గతంలో ఉపాధి హామిపధకంలో పని చేసిన ఫీల్డ్ అసిస్టెంట్, ఐటిడిఏలో ప్రత్యేక అధికారిగా పని చేస్తున్నా ఓ ఏపిఓ కారును ఢి కోని వైద్యసేవలు పొందుతు మృతి చెందిన విషయం చర్చాంశ నీయంగా మారింది.బుధవారం త్రిపురాంతకం మండలంలోని అన్న సముద్రం వద్ద జరిగిన రోడ్డు ప్రమాధంలో మాజి ఫీల్డు అసిస్టెంట్ రొడ్డా గంగారాజు తీవ్రంగా గాయపడి వినుకొండలో వైద్య సేవలు పొందుతు మృతి చెందాడు.ఇతనికి ఒక కూతూరు,ఒక కుమారుడు ఉన్నారు. ప్రమాధం జరిగిన సమయంలో ద్వి చక్ర వాహనంపై అతని బార్య ఉండటంతో ఆమెకు కూడా తీవ్ర గాయాలైనట్లు సమాచారం. దీంతొ మృతుడి కుటుంభంలో తీవ్ర విశాద చాయలు నెలకోన్నాయి. నాన్న ఎక్కడున్నావు. మృతుదు రొడ్డా గంగరాజు మృతి చెందిన విషయం తెలియని అతని కుమార్తే ,కుమారుడు వారి నాన్న సెల్ కు పదే పదే ఫోన్ చేయడం చూపరులకు కంటతడి పెట్టిస్థున్నాయి.ప్రతినిత్యం ఇంటికి వస్తు పిల్లలకు ఫోన్ చేసి ఏంకావాలిరా ..అంటు పలుకరించే ఫోన్ రాక పోవడంతో ,గంగరాజు కుటుంభం తల్లడిల్లిపోయారు..ఏ దుర్భర పరిస్దితి ఎదురొచ్చిందో,యమధర్మరాజు ఏరూపంలో వచ్చాడో,తండ్రిలేనీ పిల్లలుగా గంగారాజు కుటుంభం మిగిలిపోవడం విశాధకరం ,మాజి ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంభాన్ని కలచివేసిన ఆ ఏపిఓ వాహానం ,ఆకుటుంభాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

## ప్రజా పరిషత్‌లో శిక్షణ తరగతులు..






**సింగరాయకొండ, పెన్ పవర్ డిసెంబర్ 18**

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన శిక్షణ తరగతులకు ఎంపీడీవో డి జయమణి హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో చేపట్టవలసిన అభివృద్ధి పనులు జనరల్ ఫండ్ ద్వారా భావితరాలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధికి పాటుపడాలని కోరారు. గ్రామాభివృద్ధికి ప్రణాళికలను రూపొందించుకోవాలని అన్నారు. మండల పరిధిలోని 10 పంచాయతీలకు సంబంధించిన సర్పంచులు, కార్యదర్శులు సమన్వయంతో తమ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో పిఆర్డి సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వెటర్నరీ అసిస్టెంట్లు, ఫిషరీస్ అసిస్టెంట్లు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, వీఆర్వోలు సర్వేయర్లు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన

**పొన్నలూరు పెన్ పవర్ డిసెంబర్ 18**

మండలంలోని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్సై కె అనూక్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై కె అనూక్ బుధవారం సాయంత్రం ద్విచక్ర బాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం వలన తలకు ఎటువంటి ఇబ్బందులు కలుగవని, ప్రాణా పాయం జరగదని అన్నారు. కావున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. ద్విచక్ర వాహనాలకు సంబందించిన పత్రాలను కూడా వాహనంలో ఉంచుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్ కూడా తప్పనిసరిగా ఉండాలని, ఆలా లేకపోతె అపరాద రుసుమును కట్టవలసిన వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.



## క్రీస్తు మార్గం అందరికి అనుసరణీయం

**క్రీస్తు సూచించిన ప్రేమా దయ కృప కరుణ ప్రపంచ మానవాళి ముందుకు నడుస్తోంది**

**సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**






**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 18**

గిద్దలూరు పట్టణంలోని ఒంగోలు హైవేలో గ్రాండ్ డివైన్ ఫాస్టర్స్ అసోసియేషన్ మంగళ వారం రాత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ప్రత్యేక ప్రార్ధనా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం అశోక్ రెడ్డి మాట్లాడుతూ క్రీస్తు సూచించిన ప్రేమ, దయ, కరుణ వంటి మార్గాలలో ప్రపంచ మానవాళి ముందుకు నడుస్తుందని, క్రీస్తు మార్గం అందరికి ఆదర్శప్రాయమన్నారు .ప్రజల క్షేమంకోసం క్రీస్తు శిలువ మీద చేసిన భ లియాగం ఎంతో బాధను కలిగించే అంశమన్నారు ప్రభువు మార్గంలో నే అందరం ఇతరుల కోసం జీవిస్తే రాష్ట్రం ,దేశం సస్యశ్యామలం అవుతుందన్నారు క్రీస్తు అడుగు జాడల్లో నడిచే సేవకులందరికి ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు అనంతరం క్రిస్మస్ కేక్ కట్చేసి దేవుని కృప మనందరిపై వుండాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ద్వారా గ్రాండ్ డివైన్ ఫాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దైవ జనులకు బట్టలు పంపిణి చేశారు.. ఈ కార్యక్రమంలో అపోస్తలిక్ వ్యవస్థాపకులు డాక్టర్ జాషువా పట్టాభి , డివైన్ ఫాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా. పి. ఎఫ్రెా రావు, డా. జక్కరయ్య బాబు, ఏసురత్నం, గుర్రం దానియేలు, పందీటి రజిని బాబు, పానుగంటి ఇశ్రాయేలు, దైవజనులు, సేవకులు పాల్గోన్నారు.

## శానిటేషన్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**సిఐటీయు ఆధ్వర్యంలో ధర్నా**







**మార్కాపురం పెన్ పవర్ డిసెంబర్ 18**

మార్కాపురం పట్టణంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాల లో పనిచేస్తున్న శానిటేషన్, వాచ్మెన్ కార్మికుల ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డి కె యం రఫీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు, వాచ్మెన్ లకు జులై నుండి వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం వారి చేత చాకిరి చేయించు కుంటుందని, అతి తక్కువ వేతనం రూ6000 వేతనం వారికి చెల్లిస్తుందని అది కూడా ఆరు నెలల గా కార్మికులకు ఇవ్వకపోవటాన్ని ఆయన ఖండించారు. చాలీచాలని వేతనాలు సక్రమంగా ఇవ్వకపోవడంతో వారి కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. పేద బడుగు బలహీన వర్గాల వారు ఈ వృత్తిని నమ్ముకొని పారిశుద్ధ పనులు నిర్వహిస్తున్నారని వారికి నెలలు తరబడి వేతనాలు ఇవ్వకుంటే కార్మికుల కుటుంబాలు ఎలా జీవిస్తారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వేతనాలు లేక కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఆరు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పాఠశాలప్రారంభవకముందే స్కూల్ కి వచ్చి పారిశుద్ధ పనులు చేస్తూ పాఠశాల మూసే వరకు అంటే ఎనిమిది గంటలు పైగా పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకపోవడం విచారకరమని అన్నారు. కనీస వేతన చట్టాన్ని కార్మికులకు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, సంవత్సరానికి రెండు జతలు యూనిఫాం ప్రభుత్వం అందించాలని ఆయన అన్నారు.కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పి రూబెన్, మండల నాయకులు జి నాగరాజు, శానిటేషన్ యూనియన్ నాయకులు లక్ష్మీ, చంద్రకళ, మహాలక్ష్మి, కళావతి, రామలక్ష్మి, రమాదేవి వాచ్మెన్ యూనియన్ నాయకులు రాజశేఖర్, కాశయ్య, యాకోబు తదితరులు పాల్గొన్నారు.

## శభాష్...పోలీస్!

**పొదిలి పోలీసు అధికారులకు ఎస్పీ ప్రశంస**








**పొదిలి, పెన్ పవర్ డిసెంబర్ 18**

పొదిలి పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రత్యేకంగా ప్రశంసించారు ఇటీవల కాలంగా జరిగిన దొంగతనాలతో పాటు నేరాలను అదుపు చేయడంలో, నేరస్తులను పట్టుకోవడంలో ఉత్తమ ప్రతిభ చూపించినందుకు ఎస్పి దామోదర్ పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు, పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమనతోపాటు మర్రిపూడి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ టి రమేష్ బాబులను ఆయన బుధవారం నాడు తన చాంబర్ లో ప్రత్యేకంగా ప్రశంసించడంతోపాటు ప్రశంసా పత్రాలను కూడా అందజేశారు జిల్లా ఎస్పీ దామోదర్ నుండి ప్రశంసా పత్రాలు అందుకున్న పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, పొదిలి, మర్రిపూడి పోలీసు ఎస్సైలు వేమన, రమేష్ బాబులను పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

## జిల్లా ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న గిద్దలూరు సీఐ సురేష్

**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 18**

గిద్దలూరు పట్టణంలోని అనేక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ట్రాఫిక్ నియంత్రణలో తనదైన శైలి ఎన్నడూ లేని విధంగా గిద్దలూరు పట్టణం లో ట్రాఫిక్ నియంత్రణ, ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం లేకుండా చేసి ఫ్రెండ్లీ పోలీస్ పేరు తెచ్చుకోవటం తో పాటు ,ఇటీవల జరిగిన ఒక హత్యా కేసును ఛేదించి ముద్దాయిని కటకటాల వెక్కు పంపిన గిద్దలూరు సీఐ సురేష్ ను ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందించారు.



